# నాగుల చవితి

## "మిస్నేరు"

నాగేంద్రుడా నాగేంద్రుడా

మా వాళ్ళు చీకటి వాకిట తిరుగుతారు

నడుము త్రొక్కితే నావాళ్ళనుకో

పడగ తొక్కితే పారిపో తండ్రీ

నాగుల చవితికి నాగన్న

స్నానం సంధ్యలు నాగన్న

పువ్వులు పడగలు నాగన్న

మడిబట్టలతో నాగన్న

చిమ్మిలి చలిమిడి నాగన్న

పాలు పండ్లూ నాగన్న

దివిటీ తేజున నాగన్న

ఉపవసించుచు నాగన్న

ఉద్యాపించుచు నాగన్న

ఊరేగొస్తాం నాగన్న

పుట్టకు వస్తాం నాగన్న

పూజలు గొనరా నాగన్న